గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ సంజయ్ కూమార్
మరియు
గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ టి. అమర్ నాథ్ గౌడ్
ఎఫ్.సి.ఎ.సంఖ్య.64/2007

**ఉత్తర్వు:-**

(న్యాయమూర్తి సంజయ్ కూమార్ గారిచే జారీ చేయబడినవి.)

1. గౌరవ న్యాయమూర్తి,ఫ్యామిలీ కోర్టు, సిటీ సివిల్ కోర్టు, సికింద్రాబాద్ వారు ఎఫ్.సి. ఓపి.సంఖ్య. 173/2006 కేసులో తేది.2-3-2007 నాడు జారీ చేసిన తీర్పు మరియు డిక్రీని వ్యతిరేకిస్తూ, ఫ్యామిలీ కోర్టుల చట్టము, 1984లోని విభాగము 19 ప్రకారము ఈ అప్పీలును దాఖలు చేసిరి.అట్టి ఎఫ్.సి.ఓపి. కేసును ఈ కేసులో ప్రతివాది అయిన భర్త, ఈ కేసులో అప్పీలుదారురాలగు అతని భార్యతో జరిగిన వివాహమును రద్దు చేయకోరి, హిందూ వివాహ చట్టము 1955లోని ('చట్టము 1955' గా చెప్పబడినది) విభాగము 13(1),(iఏ), (iబి), (ii), ప్రకారము దాఖలు చేస్తూ, విడాకుల డిక్రీని మంజూరు చేయవలెనని విన్నవించెను. అయిననూ, చట్టము, 1955 లోని విభాగము 13- ఏ ప్రకారము తేదీ.02-03-2007 నాడు వారి తీర్పు మరియు డిక్రీ ద్వారా జ్యుడీషియల్ సెపరేషన్(చట్ట ప్రకారం ఎడబాటు) డిక్రీని మంజూరుచేసిరి. అట్టి డిక్రీ వలన వ్యధ చెందిన భార్య ఈ అప్పీలును దాఖలు చేసెను. ఈ అప్పీలు క్రింద దాఖలైన ఎఫ్.సిఎఎమ్.పి సంఖ్య. 132/2007లో ఈ కోర్టువారు అప్పీలులోని అట్టి తీర్పు మరియు డిక్రీని తాత్కాలికముగా నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిరి.

2. ఇలా ఉండగా, తేది. 15-02-2019నాడు ఈ కేసు విచారణకు వచ్చినది. ఆ సమయములో, ఫ్యామిలీ కోర్టువారు డిక్రీని మంజూరు చేసినప్పటికీ, కక్షిదారులిరువురూ సహ జీవనము చేయుచున్నారని కక్షిదారులిరువురి తరపు విజ్ఞుడైన న్యాయవాది కోర్టువారికి తెలిపెను. అందువలన కోర్టువారు కక్షిదారులిద్దరినీ తేది. 08-04-2019నాడు ఈ కోర్టులో హాజరు కావలెననియూ మరియూ వారు రాజీ పత్రమును దాఖలు చేయవలెనని ఆదేశించెను.

3. ఈ దినము అప్పీలుదారు – భార్య స్వయముగా హాజరైనది.ఆ సమయములో,ప్రతివాది –భర్త తరపువిజ్ఞుడైన న్యాయవాది అగు శ్రీ డి.కృష్ణమూర్తి, తాను అనేక ప్రయత్నములు చేసిననూ, తన క్లయింట్ తన ఆఫీసుకు గానీ, కోర్టుకు గానీ హాజరు కాలేదని కోర్టుకు తెలిపెను.

మరియు ఉపదేశముల వలన ప్రతివాది – భర్త ప్రస్తుతము తన భార్యతో కలసి సఖ్యతగా నివసించుచున్నాడని న్యాయవాది తెలిపెను. అప్పీలుదారురాలైన భార్య తరపు న్యాయవాది కుమారి మంజరి ఎస్. గను స్థానములో విజ్ఞ న్యాయవాది కూమారి స్నేహ బొగ్లే, కోర్టువారికి ఈ విధముగా తెలిపెను, కక్షిదారులిద్దరూ శాంతియుతముగా సహజీవనము చేయుచున్నందున ఫ్యామిలీ కోర్టువారు మంజూరు చేసిన జ్యుడీషియల్ సెపరేషన్ డిక్రీ అక్కరకు రాదు, అని తెలిపెను.

4. అప్పీలు విచారణలో ఉండగా జరిగిన పైన పేర్కొన్న సంఘటనల దృష్ట్యా మరియు తదుపరి జరిగిన పరిణామముల వలన కక్షిదారులిద్దరూ సఖ్యతతో సహజీవనము చేయుట వలన మంజూరు కాబడిన జ్యుడీషియల్ సెపరేషన్ డిక్రీ అర్ధరహితమైనది. కాబట్టి ఈ అప్పీలు అనుమతించాల్సిన అవసరం ఉందని మా అభిప్రాయము. 5. కాబట్టి ఈ అప్పీలు ఆమోదించనబడినది మరియు గౌరవ న్యాయమూర్తి, ఫ్యామిలీ కోర్టు, సిటీ సివిల్ కోర్టు, సికింద్రాబాద్ వారు ఎఫ్.సి.ఓపి సంఖ్య. 173/2006లో జ్యుడీషియల్ సెపరేషన్ కొరకు జారీ చేసిన ఉత్తర్వులు కొట్టివేయబడినవి.

6. పరిష్కారము కొరకు ఏమైనా పిటిషన్లు ఉంటే అవి కూడా కొట్టి వేయబడును.ఖర్చుల గూర్చి ఎలాంటి ఉత్తర్వులు లేవు.

**..........సంజయ్ కూమార్ న్యాయమూర్తి.**

**............ అమర్ నాథ్ గౌడ్ న్యాయమూర్తి.**

తేది.08-04-2019